


నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

గురువారం 11 డిసెంబర్ 2025

పేజీలు - 08


యురేనియం ప్రభావిత గ్రామస్థులకు

# న్యాయం చేస్తాం..!

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

### కేకే కొట్టాల గ్రామ భూసేకరణకు యూసీఐఎల్ వారి అవసరం మేరకు చర్యలు



**కడప బ్యూరో, మేజర్‌న్యూస్ :** యురేనియం ప్రభావిత గ్రామస్థులకు నష్టం జరగకుండా న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు తుమ్మలపల్లి యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (యు.సి.ఐ.ఎల్) సమస్యలపై మాజీ ఎమ్మెల్సీ బి.టెక్ రవి, ప్రాజెక్టు అధికారులు, పులివెందుల డివిజన్ రెవెన్యూ అధికారి, కేకే కొట్టాల గ్రామస్థులతో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... జాతీయ స్థాయిలో అత్యంత ప్రాధాన్యత కలిగిన యుసిఐఎల్ ప్రాజెక్టు నిర్వహణకు సంబంధించి కేంద్ర స్థాయిలో పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతోందన్నారు. యురేనియం ప్రభావిత గ్రామస్థుల సమస్యలు,వారి ప్రతిపాదనలను పరిశీలించి కేంద్రానికి నివేదిస్తామన్నారు. స్థానిక సమస్యలను పరిగణన లోకి తీసుకుని,ప్రాజెక్టు అవసరాలు,నిర్వహణ సామర్థ్యం దృష్ట్యా.. కొత్త టెయిలింగ్ పాండ్ నిర్మాణం చేపట్టడానికి ముందే ల్యాండ్ కమిటీని ఏర్పాటు చేసి కేకే కొట్టాల గ్రామాన్ని భూసేకరణ చేపట్టేందుకు చర్యలు చేపడతామన్నారు. దీనిపై పబ్లిక్ నోటిఫికేషన్ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందుకు దాదాపు 6 నెలల సమయం పడుతుందన్నారు. అంతేకాకుండా నిర్వహణలో ఉన్న పాత టెయిలింగ్ పాండ్ ఎత్తును పెంచుకునేందుకు కానీ, ఏదైనా మరమ్మతులు చేపట్టేందుకు కానీ ఉన్న అవకాశాలను పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. దేశాభివృద్ధి, ఉత్పాదక ప్రయోజనాల కోసం.. స్థానికులు తమ సొంత భూములు, సొంత నివాసాలను వదులుకోవడం త్యాగంతో కూడుకున్న విషయమే అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం ఊరిని కోల్పోతున్న యురేనియం ప్రభావిత గ్రామస్థులకు చట్టపరంగా,న్యాయ పరంగా జిల్లా యంత్రాంగం సహకరిస్తుందన్నారు. కేకే కొట్టాల గ్రామస్తులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా పరిహారం,ఉపాధి అవకాశాలను న్యాయబద్ధంగా కల్పిస్తామన్నారు. గతంలో పరిహారంతో పాటు ఇంకా కొంతమందికి పెండింగ్ లో వున్న ఉద్యోగ కల్పన కూడా త్వరలో క్లియర్ చేయాలని యూసీఐఎల్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఏదైనా సామాజిక బాధ్యతగా యురేనియం ప్రభావిత గ్రామాల్లో మౌలిక అవసరాలను కల్పించేందుకు ఇంకా మెడికల్ క్యాంపులు,

ఆర్టీసీ బస్సు ఢీ

# ఇద్దరు యువకులు మృతి

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్సై నాగమురళి



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన వినాయక శర్వాన్, కరణ్ విలాస్ జువారి కర్మాగారంలో బాబయ్య కాంట్రాక్టర్ వద్ద కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ముద్దనూరు నుంచి ప్రొద్దుటూరుకు ఆర్టీసీ బస్సు బయలుదేరింది. స్థానిక ముద్దనూరు రోడ్డులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల సమీపం వద్దకు రాగానే మరొక వాహనాన్ని క్రాస్ చేస్తున్న సమయంలో ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంలో వస్తుండగా బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో కరణ్ విలాస్ (25), వినాయక్ చర్వాన్ చౌద్రి(25) అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ నాగ మురళి పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అగ్రికల్చరల్ మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు

# ప్రమాణస్వీకారం



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప వ్యవసాయమార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్ గా షేక్. హుస్మాన్ ఘని, రాజు వెంకటసుబ్బారెడ్డి, కమిటీ సభ్యులు బుధవారం కడప మార్కెట్ యార్డులో మార్కెట్ యార్డ్ అధికారి వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులకు అండగా ఉంటామని, పదవి ఇచ్చిన ఎమ్మెల్యే మాధవి, పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. వైస్ చైర్మన్ వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవి నుంచి ..మిగతా 2పేజీలో

సీమ సమగ్రాభివృద్ధి దిశగా

# ప్రభుత్వం అడుగులు

## ఏపీకి 40 వేల కోట్లు ప్రకటించిన కేంద్రం

### టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి




**కడప రూరల్, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషితో, కేంద్ర ప్రభుత్వం వెనుకబడ్డ రాష్ట్రాల అభివృద్ధికి వర్తింప చేసే పూర్వోదయ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆ పథకాన్ని వర్తింపజేసి, 40 వేల కోట్లు ప్రకటించిందని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని ద్వారకా నగర్‌లో ఆయన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆ పథకం ద్వారా వచ్చే నిధులను మూడున్నర సంవత్సర కాలంలో ఖర్చు చేయాల్సి ఉందన్నారు. రాబోవు రూ.40 వేల కోట్లలో సగం రూ. 20 వేల కోట్లు రాయలసీమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయనుందని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం, పారిశ్రామిక అభివృద్ధి, గ్రామీణ ..మిగతా 2పేజీలో

టిడిపిలోనే ఆర్యవైశ్యులకు

# ప్రముఖ స్థానం

### బాలాజీ గ్రూప్స్ ఎండి కుప్పం సుబ్బారావు




**బద్వేల్ మేజర్‌న్యూస్:** బద్వేల్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బాలాజీ గ్రూప్స్ ఎండి కుప్పం వెంకట సుబ్బారావు కూటమి ప్రభుత్వములో ఆర్యవైశ్యులకు ప్రముఖ స్థానం ..మిగతా 2పేజీలో

భూములను పరిశీలించిన

# స్పెషల్ కలెక్టర్



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలంలోని తంబళ్లగొంది గ్రామపంచాయతీ పొలాలలో బుధవారం స్పెషల్ కలెక్టర్ జిఎన్ఎస్ఎస్ కడప జాయింట్ కలెక్టర్, అన్నమయ్య జిల్లా ఆదర్శ్ రాజేంద్రన్ భూసేకరణ విషయమై పొలాలలో తిరిగి భూములను పరిశీలించారు ఈ కార్యక్రమంలో బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ ఎస్ డి సి, టిజిపి యూనిట్ 2 కడప నీలమయ్య అట్లూరు ఇంచార్జ్ తహశీల్దారు శిరీష రెవెన్యూ, సర్వే సిబ్బంది పాల్గొన్నారు

## సీమ సమగ్రాభివృద్ధి దిశగా ప్రభుత్వం అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంత రోడ్లను నేషనల్ హైవేలకు అనుసంధానం, హార్టికల్చర్ అభివ ృద్ధి, నిరుపయోగంగ ఉన్న భూములను వ్యవసాయానికి అనుగుణంగా చేయడం జరుగుతుందని చెప్పారు. ఇక రాయలసీమ సమగ్రాభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందన్నారు. వైకాపా ఐదు సంవత్సరాల పాలనలో చేసింది అప్పుల కుప్పలే అన్నారు. ఆ అప్పులు చెల్లించే అందుకు ఒకటిన్నర సంవత్సరం పట్టిందని, వైసిపి పాలన తీరును విమర్శించారు. ఒకపక్క అభివ ృద్ధి, మరోపక్క ప్రజా సంక్షేమం ముఖ్య లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని, సర్వోదయ పథకాన్ని రాష్ట్రానికి వర్తింపజేసి, కేంద్ర నిధులు వచ్చేలా కృషిచేసిన చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## యురేనియం ప్రభావిత గ్రామస్థులకు న్యాయం చేస్తాం..!

(మొదటి పేజీ తరువాయి)

వైద్య సదుపాయాలు, పారిశుద్ధ్య అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు రావాలని, ఆ దిశ గా ఆయా గ్రామ ప్రజలకు సహకారం అందించాలని యూసీయల్ యాజమాన్యానికి జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డిఓ చిన్నయ్య, యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్, యుసీఐఎల్ సూపరింటెండెంట్ ల్యాండ్ అక్విజేషన్ ఆఫీసర్ నవీన్ కుమార్ రెడ్డి, విజయ్ కుమార్, పీకే నాయర్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్రికల్చరల్ మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులు ప్రమాణస్వీకారం

(మొదటి పేజీ తరువాయి)

తమకు గుర్తింపు వచ్చిందన్నారు. వైసిపి ప్రభుత్వంలో కేసులు పెట్టి వేధించారని చెప్పారు. గతంలో లోపాయ కారి ఒప్పందాలు చేసుకునేవారని పేర్కొన్నారు. శ్రీనివాసరెడ్డి ధైర్యం చెప్పి తనని నడిపించారని తెలిపారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అన్నారు. పదవులు పొందిన వారు రైతు సంక్షేమం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి గెలుపుకు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కష్టపడే వారికి పదవులు గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. చంద్రబాబు నాయకత్వంలో రైతులను అన్ని విధాల ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గోవర్ధన్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వల్లూరులో నేడు ప్రజా దర్బార్

**ప్రజల సమస్యలు తీర్చేందుకు - ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి రాక..**



**వల్లూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నేడు గురువారం ఉదయం 9 గంటలకు ప్రజా దర్బార్ నిర్వహించనున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి తెలిపారు, ఈ కార్యక్రమానికి కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి హాజరవుతారని తెలిపారు, మండల పరిధిలోని ప్రజలంతా ఈ కార్యక్రమానికి హాజరై తమ సమస్యలను అర్జీ రూపంలో తెలియజేయాలని తెలిపారు..

## దివ్యాంగుల హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత



**పులివెందుల మేజర్‌న్యూస్:** దివ్యాంగుల హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత అని వేముల మండల వెలుగు ఏపి ఎం ఆంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏపీ దివ్యాంగుల నెట్వర్క్ ఆధ్వర్యంలో పోలీసు అధికారులతో కలిసి దివ్యాంగుల స్ఫూర్తి ప్రదాత లూయి బ్రెయిలీ హెలెన్ కిల్లర్ చిత్రపటాలకు పూలమాలపోలీసు అధికారులతో కలిసి దివ్యాంగుల స్ఫూర్తి ప్రదాత లూయి బ్రెయిలీ హెలెన్ కిల్లర్ చిత్రపటాలకు పూలమాల నివాళులర్పించారు అనంతరం అర్బన్ సిఐ సీతారామరెడ్డి సమకూర్చిన దుప్పట్లను 30 మంది దివ్యాంగులకు ట్రాఫిక్ పోలీసులు శ్రీనివాసులు జి శ్రీనివాసులు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో వివక్షతకు గురైన దివ్యాంగులకు తమ వంతు చేయించిన అందించేందుకు 100% సకరిస్తామని తెలిపారు కార్యక్రమంలో వికలాంగు నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు రఘునాథరెడ్ వికలాంగుల సంఘం కార్యవర్గ సభ్యులు సాయికుమార్ బషీర్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# నడింపల్లిలో క్షయ వ్యాధి పై అవగాహన కార్యక్రమం

**క్షయ వ్యాధి లక్షణాలుంటే.. వైద్యున్ని సంప్రదించాలి**
**భారతి సిమెంట్ చీఫ్ మేనేజర్ పి.భార్గవ్ రెడ్డి**



కమలాపురం, మేజర్‌న్యూస్: దగ్గు, జ్వరం,ఛాతినొప్పి,రక్తంతో కూడిన దగ్గు,రాత్రిపూట చెమటలు,బరువు తగ్గడం...లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని భారతి సిమెంట్ చీఫ్ మేనేజర్ పి.భార్గవ్ రెడ్డి అన్నారు. భారతి సిమెంట్ సిఎస్ఆర్ సహకారంతో,పెయిడ్ ఎన్జీఓ ఆధ్వర్యంలో కమలాపురం మండలంలోని అగస్త్య లింగాయపల్లి(నడింపల్లి) కోదండ రామాలయంలో 100 రోజుల క్షయ వ్యాధి నిర్మూలన ప్రచారంలో భాగంగా అవగాహన ప్రచారం నిర్వహించారు.స్థానికులకు ఉచిత వైద్య శిబిరం తో పాటు ఉచితంగా గళ్ళ,రక్త పరీక్షలు నిర్వహించారు. శిబిరం వద్దకు రాలేని వారికి.. ఇళ్ల వద్దకే వైద్య సిబ్బంది వెళ్లి గల రక్త నమూనాలను సేకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి ఒకరి నుంచి మరొకరికి వ్యాపించే అంటూ వ్యాధి అని తెలిపారు. బ్యాక్టీరియా ద్వారా ఈ టీవీ వ్యాధి వ్యాపిస్తుందని ప్రజలకు అవగాహన కల్పించారు.క్షయ రోగి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు క్షయ క్రిములు గాలి ద్వారా ఇతరులకు వ్యాపిస్తాయని తెలిపారు. భారతి సిమెంట్ అసిస్టెంట్ మేనేజర్ సంగీతా చాహర్ మాట్లాడుతూ ప్రస్తుతం క్షయవ్యాధి సోకిందని ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్నారు. అనుమానం ఉన్నవారు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా గళ్ళ పరీక్ష ,ఎక్స్ రే తీయించుకోవాలని సూచించారు. క్షయ వ్యాధి ఉన్నవారికి 6 నెలలకు సరిపడే ఖరీదైన మందులు ఉచితంగా అందజేస్తారని వివరించారు. పాయసంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ కాళహస్తీశ్వర రెడ్డి, డాక్టర్ అరుణ లు మాట్లాడుతూ క్షయ వ్యాధి ప్రమాద కారకాలలో రోగ నిరోధక శక్తి ప్రథమ కారకమని తెలిపారు. మిగిలిన కారకాలలో మధుమేహం, ధూమ, మద్య పానం,అక్రమ మాదక ద్రవ్యాల వినియోగం ఉన్నాయన్నారు. భారతి సిమెంట్ సి.ఎస్.ఆర్ ఆధ్వర్యంలో, పెయిడ్ సంస్థ వారు టీబీ పై ప్రజలకు అవగాహన కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. టీవీ వ్యాధిగ్రస్తుల సమాచారం తెలిపిన వారికి పారితోషకం అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే టీవీ బాధితుని కూడా ఆర్థిక సాయంతో పాటు అవసరమైన మందులు, అన్ని విధాల తోడ్పాటు అందిస్తామని చెప్పారు.185మంది స్క్రీనింగ్ పరీక్షలకు హాజరు కాగా 82 మందికి గళ్ళ, రక్త పరీక్షలు నిర్వహించారు. వైద్యులు ప్రజలను ఉచితంగా పరీక్షించి అవసరమైన మందులు టానిక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారతి సిమెంట్ సి. ఎస్.ఆర్ విభాగం డి.మదన్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్లు సునీల్,రాణి,సిహెచ్ఓ లు మనోజ్,పి. హెచ్.ఎన్.మమత, ఏఎన్ఎం వెన్నెల, ఆశా కార్యకర్తలు వరలక్ష్మి,మరియమ్మ,పెయిడ్ సంస్థ సిబ్బంది ఆది,ల్యాబ్ టెక్నీషియన్ ప్రేమ్,104 వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# టిడిపిలోనే ఆర్యవైశ్యులకు ప్రముఖ స్థానం

కల్పిస్తున్నారని సంకల్పంతో తమ వంతు బాధ్యతగా పార్టీలో సేవలను అందించాలని సంకల్పంతో బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి ఆహ్వానం మేరకు ఆయన స్వగృహమునందు ఆర్యవైశ్య కుటుంబ సభ్యుల ముందు టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కెవి సుబ్బారావు ఏవైనా సమస్యలు తెలియజేస్తే టిడిపి నాయకుడు రితీష్ రెడ్డి వెంటనే ఆయన స్పందించి ఆర్య వైశ్యులు మన కుటుంబ సభ్యులనే భావనతో సత్వరమే పరిష్కరించి వారిని కి అన్ని విధాల సహాయ సహకారాలు అందించడం పట్ల ఆకర్షితులై టిడిపిలో పార్టీలోకి చేరి తమవంతు బాధ్యతగా నాతోపాటు 30 కుటుంబాలను టిడిపి పార్టీలోకి నియోజకవర్గ ఇన్చార్జ్ రితేష్ రెడ్డి కండవా వేసి ఆహ్వానించారన్నారు. బాలాజీ అపార్ట్మెంట్ కుటుంబ సభ్యులు డ్రైనేజీ సమస్య వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న నాటి పాలకవర్గంలో సమస్యను పరిష్కరించాలంటూ కోరినప్పటికీ ఆర్యవైశ్యులకు అనే చిన్న చూపుతో సమస్యను పరిష్కరించకుండా కాలం వెళ్లి వచ్చారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత కాలనీవాసుల సమస్యలు రితీష్ రెడ్డికి వివరించగా వెంటనే ఆయన స్పందించి సంబంధిత అధికారులను కాలువ నిర్మాణానికి అడ్డుకుంటున్న వారిని పిలిపించి సామరస్యంగా సమస్యను పరిష్కరించి వెంటనే 30 లక్షల రూపాయల నిధులతో వెంటనే డ్రైనేజీ కాలవ నిర్మాణం చేపట్టి పూర్తి చేసిన ఘనత టిడిపి పార్టీని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బద్వేల్ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి నితీష్ రెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్యులు బిజవేముల సొంత కుటుంబ సభ్యులని మా తాతగారు మాజీ మంత్రివర్యులు బిజమేముల వీరారెడ్డి సారధ్యంలో వెనువెంట ఉండి సహాయ సహకారాలు అందించిన ఆర్యవైశ్యులు కృషిని మరువలేమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఉత్సవాలకు అధికార లాంఛనాలతో రాష్ట్ర ప్రభుత్వం తరపున లాంచనాలతో అమ్మవారి సేవలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారం మరువలేనిది అన్నారు. అదేవిధంగా అమరజీవి పొట్టి శ్రీరాములు మార్గవనాన్ని విజయవాడ పట్టణంలో దాదాపుగా 8 ఎకరాల విస్తీర్ణంలో 50 అడుగుల పైబడి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం కె వి సుబ్బారావు ఆధ్వర్యంలో 30 కుటుంబాల వారు టిడిపి పార్టీలోకి రితిష్ రెడ్డి టిడిపి కండువా కప్పి ఆయన ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు రైస్ మిల్ ప్రసాద్ సీనియర్ న్యాయవాది లాయర్ ప్రసాద్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొలిశెట్టి నాగరాజ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య ఆర్యవైశ్య వర్ధక సంఘం కార్యదర్శి ఉరిమి శ్రీనివాసులు. బద్వేల్ పట్టణ మున్సిపాలిటీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ జహంగీర్ భాష ఆర్యవైశ్యులు టిడిపి నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం టిడిపి నియోజకవర్గ రితీష్ రెడ్డిని సీనియర్ నాయకులు రైస్ మిల్ ప్రసాదు న్యాయవాది ప్రసాద్ కె వి సుబ్బారావును ఆర్యవైశ్యులు గజమాలతో సన్మానించారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు




**మైదుకూరు,మేజర్‌న్యూస్:** మైదుకూరు మండలం నంద్యాలంపేట పరిధి లోని పెద్దశెట్టిపల్లె మరియు లోకాయపల్లి గ్రామాలలో రబీ సీజన్ కి సంబంధించి పొలం పిలుస్తోంది కార్యక్రమం మైదుకూరు మండల వ్యవసాయ అధికారి ఇ.బాల గంగాధర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు మైదుకూరు.శ్రీ ఎం.కృష్ణమూర్తి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణ దృష్ట్యా గ్రామాల్లో సాగుచేసిన మొక్కజొన్న ,మినుము మరియు టమోటా పంటల గురించి వాటి స్థితిగతుల గురించి రైతులతో చర్చించారు. వరి పంట కోత దశలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకి వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బాలగంగాధర్ రెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్ కి సంబంధించి క్రాప్ ఇన్సూరెన్స్ మరియు పంట నమోదు గురించి రైతులకు వివరించడం జరిగింది.అలాగే ప్రభుత్వం ద్వారా వచ్చే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమములో సహాయ మైదుకూరు వ్యవసాయ సంచాలకులు శ్రీ ఎం కృష్ణమూర్తి, మైదుకూరు మండల వ్యవసాయ అధికారి ఇ.బాల గంగాధర్ రెడ్డి, సెరికల్చర్ అధికారి గుర్రప్ప,వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## అక్రమ మందు బాటిల్లను అమ్ముతున్న మహిళపై కేసునమోదు: యస్.ఐ.సుభాన్



**కలసపాడు: మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని చింతలపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని కట్టకింద పల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం కలసపాడు ఎస్.ఐ. సుభాన్ బుదవారం బెల్ట్ షాప్ లను తనిఖీ చేసేందుకు వచ్చిన యస్ ఐ షాపులో ఉన్న పది బాటిలను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కట్టకిందపల్లి గ్రామంలో మందు బాటిల్ అమ్ముతున్న సగిలి సుశీలమ్మ దగ్గర ఉన్న మందు బాటిళ్లను స్వాధీనం చేసుకున్నరు. దొరికిన బాటిల్ల విలువ సుమారు 1300 ఉంటుందని ఎస్ఐ తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అయన తెలిపారు.

# ఆలయ నిర్మాణానికి దాతలు విరాళం

## రూ.3 లక్షలు వితరణ



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** మండలంలోని నందిపల్లి గ్రామంలో వెలసిన ఆలయ నిర్మాణానికి దాతలు విరాళం అందజేసినట్లు కమిటీ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి వెల్లడించారు. ఆ గ్రామంలోని నందిశ్వర ఆలయ నిర్మాణానికి వేంపల్లె సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, వైసిపి నాయకుడు రాచినేని వేణుగోపాల్ లు రూ.3 లక్షలు వితరణ చేశారు. దీంతో ఆలయ కమిటీ సభ్యులు, నందిపల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఆలయ నిర్మాణానికి దాతల విరాళం ఎనలేనిదని కొనియాడారు.

# పోలీస్ కానిస్టేబుల్ శిక్షణకు సన్నాహాలు

## పరిశీలించిన జిల్లా ఎస్పీ



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** ఇటీవల ఎంపికైన స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్లకు త్వరలో శిక్షణ ప్రారంభం కానున్న నేపథ్యంలో నగర శివార్లలోని జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రాన్ని (డి.టి.సి) బుధవారం జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ పరిశీలించారు . ఈ సందర్భంగా శిక్షణా కేంద్రంలోని వసతి ఏర్పాట్లను, కిచెన్ రూమ్, తరగతి గదులను, కార్యాలయ గదులను, మైదానం, అంతర్గత రహదారులను, బాటిల్ అబ్స్టాకల్స్‌ను పరిశీలించారు. తదుపరి చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.జిల్లా ఎస్పీ వెంట డి.టి.సి డి.ఎస్.పి అబ్దుల్ కరీం, డి.టి.సి ఇన్స్పెక్టర్ ఎస్.వినయ్ కుమార్ రెడ్డి, ఆర్.ఎస్.ఐ అప్పలనాయుడు, సిబ్బంది ఉన్నారు.

# నవ్యతకు నిదర్శనం 'ముసలమ్మ మరణం'



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** సాహితీవేత్త,విద్యావేత్త, సాహిత్య విమర్శకులు, చతుర భాష దురీణులు, రచయిత, వక్త, ఆదర్శవాది, రాజనీతిజ్ఞుడైన 'కళా ప్రపూర్ణ సర్ కట్టమంచి రామలింగారెడ్డి 19 సంవత్సరాల వయసులో కవిత్వీకరించిన ముసలమ్మ మరణం నాటి నవ్యతకు నిదర్శనమని, ఆయన రాసిన కవిత్వ తత్వ విచారం తెలుగులో తొలి విమర్శన గ్రంథమని, తర్వాత కాలంలోఈ విమర్శ గ్రంథం పై అనేక ప్రతి విమర్శలు వచ్చాయని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. బుధవారం కడప రెడ్డి సేవా సమితి సమావేశ మందిరంలో కడప రెడ్డి సేవా సమితి వారు కట్టమంచి రామలింగారెడ్డి 146వ జయంతిని ఘనంగా నిర్వహించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ కట్ట మంచి వారి ముసలమ్మ మరణం ఆధునిక కవిత్వానికి కావలసిన నేపథ్యాన్ని సిద్ధం చేసిందని, ఆయన తెలుగు సాహిత్యంలో సరికొత్త భావాలకు,నూతన ఆలోచన రీతులకు బాటలు వేశారన్నారు.రెడ్డి సేవా సమితి ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి ప్రసంగిస్తూ కట్ట మంచివారు భారత అర్థ శాస్త్రం, వ్యాసమంజరి, పంచమి, వేమన, ముత్యాలసరాలు,దేవీ భాగవతం, ప్రహసనాలు, ప్రతాప రుద్రీయం, ఆధునిక సాహిత్య విమర్శరీతులు మొదలైన తెలుగు రచనలతో పాటు అనేక ఆంగ్ల రచనలు కూడా చేశారన్నారు. కార్యక్రమంలో ఎన్ రవీంద్రారెడ్డి, ఎల్ మధుసూదన రెడ్డి,పి సూర్యనారాయణ రెడ్డి,బొమ్ము భూపాలరెడ్డి,కే విశ్వనాథరెడ్డి, వి రాఘవరెడ్డి, జి ఆదినారాయణ రెడ్డి, విశ్రాంత తహసీల్దార్ పోలా వెంకటరమణారెడ్డి రెడ్డి,రెడ్డి సేవా సమితి వసతి గృహ విద్యార్థినులు పాల్గొన్నారు.

# పదోన్నతికి సహకరించిన వారికి కృతజ్ఞతలు

## జిఎస్ టిఓ గంగాధర్



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** కడప వాణిజ్య పన్నుల శాఖలో విధులు నిర్వహిస్తున్న తనకు జీఎస్టీవోగా పదోన్నతి పొందడానికి సహకరించిన తోటి ఎస్సి, ఎస్టి సోదరులకు, సిటీ ఎన్జీవోస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొప్పోలు సుధాకర్, కడప డివిజన్ ప్రెసిడెంట్ యాసిన్ ఖాన్, ప్రధాన కార్యదర్శి గురుమూర్తి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లా రెడ్డి, సుబ్బారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, నాగలక్ష్మి, గుర్రం శీను, విజయ భారతి లకు, నాతోపాటు పదోన్నతి పొందిన వారికి, జిఎస్టిఒగా పదోన్నతి పొందిన కాలింగిరి గంగాధర్ బుధవారం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

## ఘనంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం




**వేంపల్లె మేజర్‌న్యూస్:** మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని ట్రిపుల్ ఐటీ పరిక్షల విభాగం అధికారి డా.అరుణ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ స్వేచ్చా వాక్ స్వాతంత్ర్యం, సమాజంలో జీవించే హక్కులే మానవ హక్కులని తెలిపారు. మానవ హక్కులని ఉల్లంఘిస్తే వారిపై ఫిర్యాదు చేసేందుకు జిల్లా నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు కమీషన్ లను ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయన్నారు. వీటిపై విధ్యార్థులకు అవగాహన ఎంతో ముఖ్యమని తెలిపారు. అలాగే అసిస్టెంట్ ప్రొఫెసర్ కోటేశ్వరి మాట్లాడుతూ మహిళా హక్కులను వినియోగిస్తూ, సంప్రదాయబద్ధంగా మహిళలు జీవించాలని, చదివే వయసులోనే ప్రశ్నించే తత్వం నేర్చుకోవాలన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి, అధికారులు డా.కళ్యాణ్ చక్రవర్తి, కోనప్ప, దీనదయాల్, సిద్ధార్థ గౌతమ్, గ్రంధాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన యాత్రను విజయవంతం చేయాలి

## బిజెపి నేత గాలి హరిప్రసాద్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** అటల్ – మోదీ సూపరిపాలన యాత్రను విజయ వంతం చేయాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారత రత్న, మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఈనెల 11 నుంచి 25 వరకు ఆయన స్పూర్తిని యువతలో నింపేందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ బస్సు యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. 18 ఏళ్ల వయసులో అటల్ జీ క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న స్వాతంత్ర్య ఉద్యమ కారుడని అన్నారు. ఆయన తెచ్చిన పాలసీలు దేశాభివృద్ధికి పునాదులని, పోక్రాన్ అణు పరిక్షలతో దేశ శక్తిని ప్రపంచానికి చాటారన్నారు. కార్గిల్ యుద్ధం ద్వారా శత్రువులకీ తిరుగులేని సమాధానం చెప్పారన్నారు. ఈనెల 11న ధర్మవరంలో ప్రారంభమయ్యే తొలిసభలో మధ్యప్రదేశ్ సిఎం మోహన్ యాదవ్ పాల్గొంటారన్నారు.

# నేటి నుంచి ఈశ్వరి దేవి ఆరాధన మహోత్సవాలు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** కాలజ్ఞానకర్త వీరబ్రహ్మేంద్రస్వామి మనుమరాలు శ్రీ ఈశ్వరీ దేవి 236 వ ఆరాధన గురుపూజ మహోత్సవాలు ఈనెల 11 నుంచి 16వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఈవో జగన్మోహన్ రెడ్డి, మఠాధిపతి వీర శివకుమార్ స్వామి పేర్కొన్నారు. 11వ తేదీన సుప్రభాత సేవతో ఈ ఉత్సవాలు ప్రారంభమవుతాయి. 12వ తేదీన అశ్వ వాహన ఉత్సవము రాత్రికి నిర్వహిస్తారు. 13వ తేదీ శనివారం ఈశ్వరి దేవి సజీవ సమాధి నిష్టవహించిన పవిత్ర దినం కావడంతో సామూహిక కుంకుమార్చనలు శాంతిహోమాలు నిర్వహిస్తారు. రాత్రికి సింహ వాహన గ్రామోత్సవం జరుగును. రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు జరుపుతారు. 14వ తేదీన వివిధ కార్యక్రమాలతో పాటు పుష్ప రథోత్సవము కోలాటం ఏర్పాటు చేశారు. 15వ తేదీన మహా ప్రసాద వినియోగంతో ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యం అని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి పేర్కొన్నారు. ద్వారకా నగర్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రజాదర్బార్ నిర్వహించి, ప్రజల నుండి నేరుగా సమస్యల వినతులను స్వీకరించారు. వినతులను పరిశీలించి, త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# 12వ పిఆర్సి, మధ్యంతర భృతిలను వెంటనే ప్రకటించాలి

## ఏపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యామ్ సుందర్ రెడ్డి




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు 12వ పిఆర్సీ, మధ్యంతర బృతిలను వెంటనే ప్రకటించాలి ఎపిటిఎఫ్ రాష్టఉపాధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు సంబందించి 12వ పిఆర్సీ వేతనసవరణ సంఘం, 30% శాతం మధ్యంతర బృతిని వెంటనే ప్రకటించాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ. శ్యాం సుందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం ఎపిటిఎఫ్ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా దువ్వూరు మండలంలోని ఉన్నత ప్రాధమిక పాఠశాలలలోని ఉపాధ్యాయులను కలిసి వారి సమస్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎపిటిఎఫ్ రాష్టఉపాధ్యక్షులు శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ 2023 జులై నుంచి 12వ పిఆర్సీ అమలులోకి రావాల్సివున్నప్పటికి ఇప్పటి వరకు కనీసం 12వ పిఆర్సీ కమీషన్ ను కూడా నియమిం చలేదన్నారు. పిఆర్సీ కమీషన్‌ను నియమించి వెంటనే 30% శాతం మధ్యంతర బృతిని ప్రకటించాలన్నారు.జులై 2024 నుంచి జులై 2025 వరకు మూడు విడతల కరువుబత్యం ప్రకటించాల్సివుందన్నారు. ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్లకు రావాల్సిన11వ పిఆర్సీ బకాయిలను ,కరువుబత్యం బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. సిపియస్ ఉద్యోగులకు పెన్షనర్లకు కరువుబత్యం బకాయిలను నగదు రూపంలో చెల్లించాలన్నారు. రాష్టప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్లకు చెల్లించాల్సిన దాదాపు ముఫై వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. సరెండరులీవు బిల్లులు ట్రెజరీలకు సమర్పించి మూడు సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకు చెల్లించలేదన్నారు. టీచర్లను బోధనేతర కార్యక్రమాలనుంచి మినహాయించి బోధనకు మాత్రమే పరిమితం చేయాలన్నారు. టీచర్ల ఉమ్మడి సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించాలన్నారు. ఇన్ సర్వీసుటీచర్లను టెట్ నుంచి మినహాయింపు నివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్సి శ్రీనివాసరెడ్డి, జిల్లాకార్యదర్సి ఇరగంరెడ్డి రమేష్ రెడ్డి, ఎపిటిఎఫ్ దువ్వూరు మండలశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్సులు సుభాహన్, నారాయణరెడ్డి, జిల్లా కౌన్సిలర్లు దామోదర్ ,మధుసూదన్ ,యోహన్ తదితరులు పాల్గొన్నారు.

# గుడిపాడు సర్పంచ్ మహబూబ్ షరీఫ్ తల్లి సుభాన్ బీ మృతి

### మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గుడిపాడు సర్పంచ్ రాజుపాలెం మహబూబ్ షరీఫ్ తల్లి సుభాన్ బీ (65)అనారోగ్యంతో మంగళవారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న మైదుకూరు నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామి రెడ్డి బుధవారం గుడిపాడు గ్రామంలో సర్పంచ్ షరీఫ్ తల్లిసుభాన్ బీ భౌతికకాయాన్ని సందర్శించి పూల మాలవేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, దువ్వూరు వైస్సార్సీపీ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ గోపిరెడ్డి బాబు, ఎంపీటీసీ గోపిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, వైసిపి నాయకులు బొంతపల్లె వెంకట సుబ్బారెడ్డి, తుమ్మల మస్తాన్ రెడ్డి, గోపిరెడ్డి గురివిరెడ్డి, మండలంలోని సర్పంచులు, వైఎస్ఆర్సిపినాయకులు కార్యకర్తలు తదితరులు నివాళులర్పించారు

# కడప జిల్లాలో ప్రతి ఎకరాకు డ్రిప్ పరికరాలు

### డ్రిప్ పరికరాలుతో అధిక దిగుబడులు – దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు డ్రిప్ పరికరాలు అందజేస్తాం
### ఏపీయంఐపి. పి.డి యం.వెంకటేశ్వర రెడ్డి





**వేముల, మేజర్‌న్యూస్:** ఉద్యాన రైతులకు బిందు సేద్యం ఒక వరమని, దీనిని ప్రతి రైతు వినియోగించుకొని లబ్ధి పొందాలని కడప జిల్లా ఏపీయంఐపి పిడి యం.వెంకటేశ్వర రెడ్డి అన్నారు. రైతు సోదరులు డ్రిప్ పరికరాల ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు అని ఏపి యం ఐ పి కడప జిల్లా పిడి యం.వెంకటేశ్వర రెడ్డి అన్నారు.బుధవారం ఉదయం పులివెందుల నియోజకవర్గం వేముల మండలం లో డ్రిప్ పరికరాలు అమర్చిన తోటలను ఏపి యం ఐ పి కడప పి.డి యం.వెంకటేశ్వర రెడ్డి పరిశీలించారు.ఈ సంద ర్భంగా ఏపి యం ఐ పి కడప పిడి యం.వెంకటేశ్వర రెడ్డి డ్రిప్ పరికరాలు అమర్చిన తోటలను సందర్శించారు,డ్రిప్ పరికరాలపై రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు.బిందు సేద్యం వల్ల భూగర్భ జలాల పరిరక్షణతో పాటు విద్యుత్ వినియోగం, సాగు ఖర్చులో ఆదా అవుతుందని, రైతుకు రాబడి అధికంగా వస్తుందని తెలిపారు. నీటి వసతి, విద్యుత్ సౌకర్యం ఉన్న వారెవరైనా ఈ పథకం కింద సూక్ష్మనీటి సేద్య పరికరాలు పొందుటకు అర్హుల ని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు డ్రిప్ పరికరలను అందిస్తుందని, ఇప్పటికే అన్ని గ్రామాల్లో డ్రిప్, స్ప్రింక్లర్స్ ను అందిస్తున్నామన్నారు, దరఖాస్తు చేసుకున్నటు వంటి రైతులకు వెంటనే డ్రిప్ పరికరాలు అందిస్తామని, ప్రతి ఒక్కరు డ్రిప్ పరికరాలతో వ్యవసాయం చేయడం లాభదాయకం అని వారు అన్నారు,ఇరిగేషన్ అనేది రూట్ జోన్ ల్లో పంటలకు నీటిని మరియు పోషకాలను అనువర్తించే సమర్థవంతమైన విధానం డ్రిప్ పద్ధతి అని,డ్రిప్ వాడకం వల్లనీటి నష్టాలను కనిష్ఠం చేయడం ద్వారా 50% వరకు సాగు నీటిని ఆదా చేస్తుంది అని,అలాగే విద్యుత్ వినియోగాన్ని ఆదా చేయడం జరుగుతుంది అని,నాణ్యమైన అభివృద్ధితోపాటు దిగుబడిలో 30% కంటే ఎక్కువ పెరుగుదల వస్తుంది అని,పొలంలో తయారు చేయడం, ఇరిగేషన్, కలుపు తీయడం మరియు ఎరువుల దరఖాస్తు సమయంలో 70% వరకు లేబర్ ఛార్జీలను ఆదా చేయడం జరుగుతుంది అని,50% తగ్గించిన ఎరువులపై ఖర్చు మరియు ఎరువులను డ్రిప్ సిస్టమ్ ద్వారా సమర్థవంతంగా వినియోగించుకోవచ్చు అని,డ్రిప్ ద్వారా నీటి పారుదల కొరకు సెలైన్ నీటిని ఉపయోగించే అవకాశం ఉంది అని,వాతావరణ తేమ తక్కువగా ఉండటం వల్ల చీడపీడల దాడి తక్కువగా ఉంటుంది అని,డ్రిప్ ఇరిగేషన్ అమలు చేయడం ద్వారా సాగు మొత్తం ఖర్చు 40% వరకు అధా అవుతుంది అని వారు అన్నారు, డ్రిప్ పద్ధతిలో అరటి పంట లో అధిక దిగుబడి సాధించ వచ్చు అని, అరటిలో అధిక వర్షాల వలన సిగటోగ ఆకు మచ్చ తెగులు వస్తుందని సరైన యాజమాన్య పద్ధతులు పాటించి నివారించుకోవాలి అని తెలియజేశారు. సిగటోగ ఆకు మచ్చ తెగులు సోకిన ఆకులు శిలీంద్ర ద్రావణి మందులు పిచికారి చేసిన తర్వాత మాత్రమే కత్తిరించి తీసివేయడం మంచిదన్నారు. ప్రారంభదశలో ఉన్నప్పుడు కార్బండిజమ్ మాంకోజెబ్ లేదా షాప్ మినరల్ ఆయిల్ వంటివి కలుపుకొని పంట ఆకులు తడిచే విధంగా పిచికారి చేయాలని సూచించారు అలాగే పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా రైతు బరోసా కేంద్రం వద్ద డ్రిప్ పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించరు.రైతులకు 10 ఎకరాల వరకు 90% సబ్సిడీ వస్తుంది అని,అలాగే ఎస్సీ ఎస్టీ రైతులకు 5 ఎకరాల వరకు ఉచితం అని తెలిపారు.ఈ కార్యక్రమం లో వీరితో పాటు అధికారులు ఏపీ యం ఐ పి ఎంఐ ఇంజనీర్ శ్రీనివాసులు,కడప జిల్లా మేఘ కంపెనీ డి సి ఓ చల్లా సునీల్ కుమార్, సిగ్నేట్ భాస్కర్ రెడ్డి, హైదర్, వివిధ కంపెనీల ప్రతినిధులు, సిబ్బంది రైతులు ఉన్నారు.

# హక్కుల్లేని జీవితం బానిస

### విశ్రాంత మేనేజర్ జీ.గోపాల్




**వేంపల్లె మేజర్‌న్యూస్:** హక్కుల్లేని జీవితం బానిస లాంటిదని పరిశ్రమల శాఖ విశ్రాంత మేనేజర్ జీ.గోపాల్ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం మానవ హక్కులపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ బాధ్యత కలిగి జీవనాభివృద్ధికీ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేంద్ర, వైస్ ప్రిన్సిపాల్ డా.సతీష్, ఎన్ఎస్ఎస్ అధికారులు డా.మల్లేశ్వరమ్మ, డా.ఓబుల్ రెడ్డి, అధ్యాపకులు గంగాధర్, శ్రీకాంత్ రెడ్డి, షఫివుద్దీన్, కిరణ్మయి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల యందు కాన్పులు చేయించుకోవాలి

### హైరిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించండి – మాతృ మరణాలు నివారిద్దాం..! – డాక్టర్ సురేష్ బాబు , డాక్టర్ హేమలత



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రధాన మంత్రి సురక్షత మాతృత్వ అభియాన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ హేమలత లు మాట్లాడుతూ బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మండలంలో వివిధ గ్రామాల నుంచి 25 మంది గర్భిణీ స్త్రీలు పాల్గొన్నట్లు తెలిపారు. వీరిలో 8 మంది ఐరిస్క్ గర్భిణీలను గుర్తించి వీరికి స్కానింగ్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని డాక్టర్లు తెలిపారు.ప్రతి గర్భిణీ స్త్రీ రక్తహీనత లేకుండా, మంచి బలవర్ధకు ఆహారం తీసుకొని సురక్షక కాన్పు కావాలని అదేవిధంగా స్త్రీ వ్యాధి నిపుణులు మరియు వైద్యాధికారులు దగ్గర గర్భవతి సమయంలో సలహాలు సూచనలు తీసుకుని ఆసుపత్రుల నందు జరుగు రక్త పరీక్షలు, హైపర్ టెన్షన్ డయాబెటిస్ మొదలగు పరీక్షలు అన్నీ కూడా ఉచితముగా గవర్నమెంట్ హాస్పిటల్ నందు అందించబడునని అదేవిధంగా గవర్నమెంట్ హాస్పిటల్ లో కాన్పు జరిగినట్లయితే,ఉచిత వైద్యము ఉచిత రక్త పరీక్షలు, ఉచిత రవాణా కొరకు 108, మరియు ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన కింద ప్రతి మొదటి కాన్పుకు రెండు విడతలగా 5000 రూపాయలు, ప్రభుత్వాసుపత్రుల్లో కాన్పులైతే పట్టణము 600 అదే గ్రామీణ ప్రాంతంలో అయితే 1000 రూపాయలు మరియు ప్రైవేట్ హాస్పిటల్లో మరియు గవర్నమెంట్ హాస్పిటల్ నందు కాన్పు అయిన వారికి ఆరోగ్యఆసరా కింద ఐదు వేల రూపాయలు అందించబడినని తెలిపారు. గ్రామీణ గ్రామీణ ప్రాంతంలో సీజన్లో వచ్చ్ జ్వరాలను, స్క్రబ్ టైఫస్ మొదలగు జ్వరాలను గుర్తించి సరైన సమయంలో సరైన వైద్యం అందించాలని,ప్రతి జ్వరం కేసును ఆన్లైన్లో నమోదు చేసి ప్రజలకు అవగాహన కల్పించలని సిబ్బంది కి సూచించారు. అదే విధంగా సంక్రమణ, ప్రతి గర్భిణీ స్త్రీ ప్రతి నెల 9వ తారీకు జరుగు ప్రధానమంత్రి మాతృత్వం అభియాన్ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్లు ఇచ్చినటువంటి సలహాలు సూచన పాటించి మంచి పోషక ఆహారాన్ని తీసుకొని రక్తహీనత లేకుండా చూసుకోవాలని అదేవిధంగా అంగన్వాడి సెంటర్ నందు ఇచ్చినటువంటి పోషకాహారం కూడా ఉపయోగించుకొని రక్తహీనత లేకుండా ఏఎన్ఎం వరకు ఇచ్చు రక్తహీనత మాత్రలు గర్భవతిలు క్యాల్షియం మాత్రలు తీసుకోవాలని,లింగ నిర్ధారణ చట్టంపై గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య వైద్య ద్వారా అవగాహన కల్పించి ఆడైనా, మగైనా ఇద్దరు సమానమని బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పైన గర్భిణీ స్త్రీలకు వివరించడమైనది.ఈ కార్యక్రమంలో శాంతకుమారి, విజయకుమారి, విలేజి హెల్త్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్,ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్న మైనది.

## మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన సదస్సు

### బాలికలకు ఉచితంగా మెంస్ట్రు పీడియా కామిక్ బుక్స్ అందజేత




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్లలోని యూనివర్సల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 5 వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న 110 మంది బాలికలకు మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్రయాన్స్ హాస్పిటల్ చీఫ్ డా. అమితా రెడ్డి, ఎడ్యుకేషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్స్ చిత్తా మేరీ ప్రజ్వలా రెడ్డి, కశ్యం గురు లక్ష్మి హెల్త్ ఎడ్యుకేషనల్ అవగాహన సదస్సు ను ఏర్పాటు చేసి బాలికలకు ఉచితంగా మెంస్ట్రుపీడియా కామిక్ బుక్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బాలికలు నెలసరి అన్నది ఒక బాలిక నుండి యువతిగా మారే దశలో మొదలయ్యే శారీరకమైన మార్పులు అని, వీటి గురించి ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్నారు. అయితే శారీరిక పరిశుభ్రత పాటిస్తూ పౌష్టికమైన ఆహారం తీసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా ఈ సందర్భంగా మదర్ తెరెసా ఫౌండేషన్ వారి ఎడ్యుకేషనల్ ప్రోగ్రామ్ కింద యానిమేటెడ్ యూట్యూబ్ ఛానల్ మినీ మచ్చాస్ ను విద్యార్థిని విద్యార్థులకు పరిచయం చేశారు. ఈ ఛానల్ ద్వారా ప్రతిరోజు అప్లోడ్ అయ్యే వీడియోస్ వల్ల ఎడ్యుకేషన్ విత్ ఫన్ మోటివేషన్ పిల్లలకు వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఫౌండేషన్ సభ్యులు మురళి, నవీన్, సాగర్ పాల్గొన్నారు.

## శివపురం సూరత్ సౌజన్యంతో వృద్ధాశ్రమాలలో దుప్పట్లు పంపిణీ



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: సూరత్ లో నివాసం ఉంటున్న శివపురం వెంకటేశ్వర్లు ధర్మపత్ని మంజుశ్రీ కుమారుడు తరుణ్ కుమార్ సౌజన్యంతో బుధవారం ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ రోటరీ కంటి ఆసుపత్రి కసెట్టి హై స్కూల్ ఉపాధ్యాయుడు ఆర్యవైశ్య సభ ఉద్యోగుల వర్గం సభ్యులు దొంతు మురళీకృష్ణ ఆధ్వర్యంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వృద్ధాశ్రమంలో 43 మంది వృద్ధులకు అమ్మానాన్న మదర్ తెరిసా వృద్ధాశ్రమంలోని 27 మంది అనాథ వృద్ధులకు శీతాకాలంలో చలి తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా చలి నుండి మాతృ సమానులు పితృ సమానులైన వృద్ధాశ్రమాలలోని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి, రోటరీ క్లబ్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ఖాన్, జాయింట్ సెక్రెటరీ పాలగిరి ఖాదర్ భాష ,ట్రెజరర్ దొంతు బాలాజీ, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వృద్ధాశ్రమం నిర్వాహకులు పి సుబ్బరాయుడు, మేనేజర్ పి రఘునాథ్, అమ్మానాన్న మదర్ తెరిసా అనాథ వృద్ధాశ్రమం మేనేజర్ ఎం రామారావు సిబిఐటి కళాశాల నోవా రోటరాక్ట్ క్లబ్ సభ్యులు ఎంవి రమణ పి రాఘవ శ్రీ నందన్ సి బాలాజీ ఈ కార్తికేయ రెడ్డి యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా సహాధ్యక్షులు రవికుమార్ మైదుకూరు దువ్వూరు మండలాల కార్యదర్శులు వృద్ధులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 11 డిసెంబర్ 2025

## రాజుపాలెం లోని గంగమ్మ తల్లిని దర్శించుకున్న నల్లేరు విశ్వనాథరెడ్డి



**గోపవరం, మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని బద్వేల్ మండలము రాజుపాలెం గ్రామము లో శ్రీ గంగమ్మ తల్లి దేవాలయము నందు శ్రీ గణపతి రుద్ర సహవ సహిత శత చండీయాగ మహోత్సవమును పుష్పగిరి సంస్థానదీశులు శ్రీశ్రీశ్రీ అభినవోద్దండ విద్యా శంకర భారతీస్వామి వారి ఆశీస్సులతో నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమానికి వైయస్సార్సీపి రాష్ట్ర అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించునున్నారు. బిజివేముల లంకారెడ్డి, బద్వేలు మండల ఉపాధ్యక్షులు బుట్టి నర్సింహారెడ్డి ఆహ్వాన మేరకు బద్వేల్ నియోజకవర్గ వైయస్సార్సీపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డిని ఆలయ నిర్వాహకులు సాగరముగా ఆహ్వానించి వేద పండితుల ఆశీర్వచనములతో దేవస్థానం నందు నిర్వహించే ప్రత్యేక పూజ మరియు హోమ కార్యక్రమములలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ సందర్భముగా పుష్పగిరి సంస్థానాదిశులు శ్రీశ్రీశ్రీ అభినవొద్దండ విద్యా శంకర భారతి స్వామి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమములో బద్వేల్ నియోజకవర్గ వైయస్సార్సీపి ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొనడం జరిగినది.

## హిందూ సమాజంలో ఐక్యతే లక్ష్యం



కడప క్రైమ్, మేజర్‌న్యూస్: రాష్ట్ర స్వయం సేవా సంస్థ ఏర్పాటై 100 సంవత్సరాలు పూర్తయిన నేపధ్యంలో నిర్వహించే హిందూ సమ్మేళనంలో ప్రతి ఒక్కరూ పాల్గొని హిందూ సమాజంలోని ఐక్యతను చాటి చెప్పాలని హిందూ సమ్మేళన సమితి ప్రతినిధులు కోరారు. ఈ మేరకు కడప నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. భారతదేశంలో దేశంలో హిందూ సమాజం కోసం ఎంతోమంది తమవంతుగా సేవలు అందిస్తున్నారన్నారు. అంతేకాకుండా హిందువుల సమస్యలు తీర్చేందుకు అనేక ధార్మిక, సామాజిక సంస్థలు పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. నేడు భారతదేశంలో హిందూత్వం నిలబడి ఉందని చెప్పేప్పేందుకు దాని వెనుక ఎంతోమంది కృషి ఉందని, ఈ హిందూ సమాజం అభ్యున్నతికి కష్ట పడుతున్న సంస్థల్లో రాష్ట్ర స్వయం సేవా సంస్థ ప్రధానమైందన్నారు. హిందూ ధర్మం కాపాడేందుకు వందేళ్ల కిందట ఈ సంస్థను స్థాపించి హిందువులకు అండగా నిలబడటం జరుగుతోందని వివరించారు. ఈ సంస్థ వంద సంవత్సరాలుపూర్తి చేసుకోవడంతోపాటు వారికి కృతజ్ఞతగా పలు ప్రాంతాల్లో హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈ సమ్మేళనంలో ప్రముఖుల ప్రసంగాలు, ఆర్‌ఎస్ఎస్ సేవలు, హిందూ సమాజాన్ని చైతన్యవంతులను చేసే అంశాలను గురించి తెలియజేస్తారన్నారు. హిందువులకు రుణం తీర్చుకునే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, కార్యదర్శి శివకేశవ, శ్రీధర్, సతీష్‌తోపాటు ఇతర నేతలు పాల్గొన్నారు.

## దుష్ప్రచారం చేస్తే ఊరుకునేదే లేదు

### వర్ర రవీంద్రనాథ్ రెడ్డి



కడప క్రైమ్, మేజర్‌న్యూస్: సోషియల్ మీడియాలో తాను వైఎస్ కుటుంబ సభ్యులను దూషించినట్లు నాపై దుష్ప్రచారం చేయడం తగదని వైఎస్సార్ సీపీ సోషియల్ మీడియా యాక్టివిస్టు వర్ర రవీంద్రారెడ్డి తెలిపారు. బుధవారం కడపలోని వైఎస్సార్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోషియల్ మీడియా వేదిక తనపై జరిగిన ప్రచారంపై పోలీసు శాఖ చర్యలు తీసుకోవాలన్నారు. వైఎస్ షర్మిలమ్మ, వైఎస్ విజయమ్మ, వైఎస్‌సునీతమ్మపై సోషియల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై 2024 ఫిబ్రవరిలో తాను పులివెందుల పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఫిర్యాదు చేసిన 48 గంటల్లోపుగానే నిందితుడిని అరెస్టు చేసి జిల్లా ఎస్పీ సమక్షంలో మీడియా సమావేశం ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. అయితే ఆ నిందితుడిపై ఇంతవరకు ఎటువంటి చార్జిషీటు వేయలేదని, కనీసం పేరును కూడా వెల్లడించలేదన్నారు. ఐటీడీపీకి చెందిన వ్యక్తి నా పేరుపై 18 ఫేక్ అకౌంట్లు చేసి వైఎస్ షర్మిలమ్మ, వైఎస్ విజయమ్మ, వైఎస్ సునీతలపై తాను సోషియల్‌మీడియాలో అసభ్యంగా పోస్టులు పెట్టినట్లు దుష్ప్రచారం చేశారన్నారు. ఈ విషయంగా తాను ఇచ్చిన ఫిర్యాదు పై పోలీసు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకున్నారో తెలియజేయాలన్నారు. ఈ కేసులో తనకు సంబంధం లేదని స్వయాన జిల్లా ఎస్పీ తెలిపారని, ఇప్పటి వరకు ఈ కేసులో స్థానిక పోలీసులు ఎందుకు ఛార్జీ షీట్ వేయలేదని ప్రశ్నించారు. తాను ఏరోజు వైఎస్ కుటుంబాన్ని దూషించలేదని, ఆ కుటుంబాన్ని దైవంగా భావిస్తానని తెలిపారు.

## టిడిపి నాయకుడిని ఆసుపత్రిలో పరామర్శించిన టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి



**కోడురు, మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గంలోని బి కోడూరు మండలం మునెల్లి పంచాయతీ రాజుపాలెం కి చెందిన సర్పంచ్ ఓబుల్ రెడ్డి రమణారెడ్డి సోదరుడు వెంకట రమణ రెడ్డి కడపలోని శ్రీకర హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కొని రెడ్డి రితేష్ రెడ్డి బుధవారం పరామర్శించారు . ఆయన ఆరోగ్య పరిస్థితులపై డాక్టర్ను ప్రత్యేకంగా కలిసి అడిగి తెలుసుకున్నారు. అనంతరం చికిత్స చేయించుకున్న టిడిపి నాయకుడిని ఆరోగ్యముపై ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతముగా ఉండాలని ఆయన కోరారు. ఆయన వెంట కాశినాయన మండల పార్టీ అధ్యక్షుడు రాజా రెడ్డి బి కోడూరు మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,అమర్నాథ్ రెడ్డి, ఎల్ఎస్బి డ్యామ్ చైర్మన్ రమణారెడ్డి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.

## పార్టీ బలోపేతం భవిష్యత్ కార్యచరణకు వైసీపీ కమిటీ సమావేశాలు



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్: సింహాద్రిపురం మండలం పైడిపాలెం గ్రామంలో కోర్ కమిటీ సమావేశ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి పార్టీ అనుసరించాల్సిన వ్యూహాల పై చర్చిస్తూ పార్టీని బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు మాజీ ముఖ్యమంత్రి వై జగన్మోహన్ రెడ్డి ఆశయాల అనుగుణంగా ప్రజల్లోకి వెళ్లి గత ప్రభుత్వం లో అందించిన సంక్షేమ పథకా లను అభివృద్ధిని తెలియపరచి స్థానిక సంస్థ ఎన్నికలలో వైఎస్ఆర్సిపి పార్టీ విజయ సాధించడానికి కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో పరిశీలకులు EXమార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, పరిశీలకులు జిల్లా కార్యదర్శి సాకం నీలవర్ధన్ రెడ్డి, సర్పంచ్ శివారెడ్డి, ఐటీ విభాగం గోవర్ధన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రుషికేశ్వర్ రెడ్డి, మైనారిటీ పులివెందుల నియోజకవర్గం ముల్లా బషీర్, సోషల్ మీడియా విభాగం ముల్ల బిలాల్, పల్లెటి కృష్ణ, అన్నం సురేష్ చేనేత కార్మిక అధ్యక్షుడు ఈశ్వరయ్య, ఎస్సీ ఉపాధ్యక్షుడు రేలా నాగరాజు, చుక్క శ్రీకాంత్ సోషల్ మీడియా మరియు ఆ గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజా వైద్యం ప్రజల హక్కు అన్న నినాదంతో, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి ర్యాలీ

### ఎమ్మెల్సీ గోవిందరెడ్డి- ఎమ్మెల్యే డాక్టర్ సుధా




**గోపవరం మేజర్‌న్యూస్ :** ప్రజా వైద్యం ప్రజల హక్కు అన్న నినాదంతో, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోట్లాది గళాలు ఏకమవుతున్న "ప్రజా ఉద్యమం" కార్యక్రమంలో భాగంగా బుధవారం బద్వేలు నియోజకవర్గంలో ర్యాలీ నిర్వహించారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి పిలుపుకు స్పందిస్తూ, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు విశాలంగా పాల్గొన్న ఈ ర్యాలీని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించారు. బద్వేలు టౌన్‌లోని ఎమ్మెల్యే పార్టీ కార్యాలయం నుండి జిల్లా పార్టీ కార్యాలయానికి ప్రజలు స్వచ్ఛందంగా సంతకం చేసిన పత్రాలను తరలించే ఈ ర్యాలీలో పాల్గొన్న అనంతరం ఇద్దరు నేతలు మాట్లాడుతూ, ప్రజల ప్రతి సంతకం ప్రభుత్వానికి ఇచ్చే శక్తివంతమైన హెచ్చరిక అని పేర్కొన్నారు. సేకరించిన అన్ని సంతకాలను పూర్తిగా డిజిటలైజ్ చేసి, 15వ తేదీన ఇవి జిల్లా కార్యాలయం నుంచి కేంద్ర కార్యాలయానికి పంపనున్నట్లు తెలిపారు. 17వ తేదీన వైయస్ జగన్ మోహన్ రెడ్డి గవర్నర్‌ను కలిసి కోటి సంతకాల పత్రాలను అందజేస్తారని వెల్లడించారు. కాగా, జగన్ ప్రజల ఆరోగ్య హక్కు కోసం నిర్మాణం ప్రారంభించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కమీషన్ల కోసం ప్రైవేటీకరణలోకి నెట్టేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని, ఇది పేద ప్రజలు మరియు విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్రమైన దెబ్బ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో ఒకేసారి 17 మెడికల్ కాలేజీల నిర్మాణం మొదలయ్యి వాటిలో 7 పూర్తవగా, 5 కాలేజీల్లో అడ్మిషన్లు జరగగా, మిగతా కాలేజీల పనులు వివిధ దశల్లో ఉన్నప్పటికీ, ఇప్పుడు పీపీపీ పేరిట 10 కొత్త కాలేజీలను ప్రైవేటు పరం చేయడం తీవ్ర అన్యాయమని వారు పేర్కొన్నారు. ఈ తప్పుదారి వల్ల రాష్ట్రంలో మొత్తం 2,450 ఎంబీబీఎస్ సీట్లు విద్యార్థులు కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. మెడికల్ కాలేజీలతో ఏర్పడే నర్సింగ్, పారా మెడికల్, వైద్య శిక్షణ సంస్థలు యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలను కల్పించగలవని, ప్రతి ప్రాంత అభివృద్ధికి ఇవి మూలస్తంభాలవుతాయని గుర్తుచేశారు. కార్యక్రమంలో భారీ ఎత్తున వైసీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాల ఋణం తీర్చుకుందాం - పూర్వ విద్యార్థుల చేయూత

తొండూరు మేజర్ న్యూస్ :-మండలకేంద్రంలో ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యను అభ్యసించిన 1996-97 విద్యాసంవత్సరం లో పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు 43000 రూపాయలు చెక్కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కు అందచేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు నాగేష్ కుమార్. రామ మునిరెడ్డి మాట్లాడుతూ పాఠశాల లో చదువుతూ ఉన్నత స్థానాలలో ఉన్న ప్రతి పూర్వ విద్యార్థి పాఠశాల ఋణం తీర్చుకోవాలని అలాగే పాఠశాల అభివృద్ధి కి సహకరించవలసిన అవసరం ఎంతయినా ఉందని వారు అన్నారు. చదువు తో పాటు క్రీడలను కూడా ప్రోత్సహించడం అవసరం ఎంతయినా ఉందని వారు తెలియజేసారు. పాఠశాల లో క్రీడాకారులను తీర్చి దిద్దే విదంగా కృషి చేయాలన్నారు. పాఠశాల అభివృద్ధి కి ప్రతి ఒక్కరు చిన్న పెద్ద బేధం లేకుండా తమ వంతు కృషి చేయవచ్చు అని వారు అన్నారు. అలాగే పదవతరగతి పబ్లిక్ దగ్గర పడడుండడంతో పిల్లల పట్ల ప్రతేక శ్రద్ద కనబరచాలని పాఠశాల మండల స్థాయి లో మంచి ప్రతిభ కనబరిచే విదంగా కృషి చేయాలనీ వారు అన్నారు. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు



రవిశంకర్ రెడ్డి.గంగాదేశ్వర్ రెడ్డి చందు. మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సిగ టోక తెగులు  నివారణపై అవగాహన కార్యక్రమం



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల ఎంపీడీఓ ఆఫీస్ నందు గల మీటింగ్ హాల్ లో పులివెందుల నియోజకవర్గ రైతు సేవా కేంద్రం సిబ్బందికి అరటి  సిగటొక ఆకుమచ్చ  తెగులు నివారణ మరియు చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలు మరియు గెలల యాజమాన్యం పై  శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో అరటి పరిశోధనా స్థానం, కొవ్వూరు సీనియర్ ఉద్యాన శాస్త్రవేత్త  రవీంద్ర కుమార్ , ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు రవిచంద్ర బాబు  పాల్గొనడం జరిగింది. శాస్త్రవేత్త రవీంద్ర కుమార్  మాట్లాడుతూ అరటి పంటలో ఎరువులు వేయటం అనేది మొక్కలు నాటిన 20  రోజుల నుండి ప్రారంభించాలని, 7 నెలల వరకు అరటికి వదల్సిన ఎరువులలో 80% వేసుకోవాలని మిగతా 20 % గెల వేసిన తర్వాత వేసుకోవాలని, గెల వేసిన తర్వాత మొక్కకు మనం ఎంత ఎరువులు వేసిన తక్కువ గ తీసుకుంటుందని తెలియజేసారు, అరటి లో మొక్కలు నాటిన తర్వాత రోజుకు 10 లీటర్ల నీరు ఒక మొక్కకు, పెరుగుదళ దశలో 15-20 లీటర్లు నీరు, గెల వేసిన తర్వాత వేసవి కాలం లో చెట్టుకు 25-30 లీటర్లు నీరు అవసరం అవుతుందని తెలియజేశారు. అరటి లో కాయల మీద తామర పురుగుల ఉధృతుని తగ్గించడానికి అరటి మొగ్గ మొక్క మీద నిటారుగా ఉన్న దశలో ఇమిడాక్లోప్రిడ్ 0.6 యం.ఎల్ లీటర్లు నీటికి కలుపుకొని ఒక్కొక్క మొగ్గకు 50-100 మిల్లి లీటర్లు మందు ద్రావణం వెళ్లేలా సూదితో ఇంజక్షన్ వేసుకోవాలని, గెల నాణ్యత పెరిగే దానికి 0:0:50 5 గ్రాములు గెలకు పిచికారి చేసుకోవాలని, గెలలకు తోడుగులు వేసుకోవాలని తెలియజేసారు. సిగటోక ఆకుమచ్చ తెగులు వ్యాపించిన తోటల్లో ఆకులు తక్కువై కాయలు మాగే  అవకాశం ఉందని తక్కువ  తీక్షణత  కలిగిన మందుల నుండి ఎక్కువ తీక్షణత కల మందులను పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. అరటి ఆకులపై మచ్చులు కనిపించక ముందు  క్లోరోతలోనిల్ 2 లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలని, ఆకులపై మచ్చులు కనిపించిన తర్వాత ప్రొపెకోనాజోలు  1  లీటర్ల నీటికి ం మినరల్ ఆయిల్ 10 లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలి. గెల వేసిన తర్వాత ట్రైఫ్లోక్సి స్ట్రోబిన్ ం టెబుకోనాజోలు 1.4  గ్రాములు లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలని తెలియ జేశారు. ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు రవిచంద్ర బాబు  మాట్లాడుతూ అరటి గెలలకు మొగ్గ  ఇంజక్షన్లు  మరియు గెలలకు తొడుగులు వేసుకున్నట్లయితే ఉద్యాన శాఖ వారు  50% రాయితీ 25500  ఇస్తారని తెలియజేశారు కాయ నాణ్యతను పెంపొందించుకునే దానికి గెలవేసిన వెంటనే తామర పురుగులను నివారించేందుకు తగిన మందులను పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. జాతీయ వెదురు పథకం క్రింద హెక్టారు కు 400 వెదురు మొక్కలు నాటుకున్నాట్లయితే మొదటి సంవత్సరం 36000/- హెక్టారు కు రెండవ సంవత్సరం 24000/- హెక్టారు కు సబ్సిడీ ఇస్తారని తెలియజేసారు. గెట్ల పైన నాటుకున్నాట్లయితే మొక్కకు మొదటి సంవత్సరం 90/- రెండవ సంవత్సరం 60/- ఇస్తారని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో , ఉద్యాన అధికారి పులివెందుల, గ్రామ ఉద్యాన సహాయకులు  పాల్గొన్నారు.. ఈ కార్యక్రమం లో ఉద్యాన అధికారి గారు మాట్లాడుతు ఇటీవల కురిసిన వర్షాల వలన అరటి పంట లో సిగటోక ఆకు మచ్చ తెగులు ఉధృతి పెరిగే అవకాశం ఉందని అందువలన  మందు పిచికారీ చేసిన తరువాత మాత్రమే తెగులు సోకినా ఆకులను కోసివేయాలని, భూమిలోని తెమను చూసుకొని తోటకు నీరు పెట్టాలని తెలియజేసారు. ప్రస్తుతం వర్షాల తర్వాత యూరియా మరియు పోటాష్ లను డ్రిప్ లో పంపించాలని తెలియజేసారు.  జరిగింది.

## పార్టీ బలోపేతానికి కలిసి కట్టుగా కృషి చేద్దాం

## జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కలిసి కట్టుగా కృషి చేద్దామని జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక 2వ ఎంపిటిసి పరిధిలోని బొడ్డు రాచన్నవీధిలో సంస్థాగత కమిటీ ఏర్పాటుకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డిల ఆదేశాల మేరకు అన్ని విభాగాల్లో కమిటీలని ఏర్పాటు చేశారు. అనంతరం జడ్పీటీసీ మాట్లాడుతూ కష్టపడి పని చేసిన వారికి తగిన ప్రాధాన్యత, ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందన్నారు. తమకు సూచించిన నియామక కమిటీలో చురుగ్గా పాల్గొని పార్టీ పటిష్టతకు మరింత బాధ్యత కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, సీనియర్ నాయకుడు రామచంద్రారెడ్డి, రాష్ట్ర యువ నాయకుడు రాచినేని వేణుగోపాల్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా, మండల ఉపాధ్యక్షులు మునీర్, రవిశంకర్ గౌడ్, ఎంపిటిసిలు కటిక చంద్రశేఖర్, మణిగోపాల్ రెడ్డి, నాయకులు బిఎస్ షేక్షావలి, బికారి, ఆది తదితరులు పాల్గొన్నారు.

## వై.వి.యూలో ఏ.బీ.వీ.పీ రాష్ట్ర మహాసభల గోడ పత్రిక విడుదల



**వై.వి.యూ, పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ( ఏ.బీ.వీ.పీ) కడప జిల్లా యోగివేమన యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 19 20 21 తేదీలలో ఒంగోలులో జరుగు ఏ.బీ.వీ.పీ రాష్ట్ర మహా సభ ల గోడ పత్రికలను యూనివర్సిటీ ముఖ ద్వారం ఎదుట విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోడూరు మల్లికార్జున, యూనివర్సిటీ అధ్యక్షులు మల్లికార్జున, యూనివర్సిటీ కార్యదర్శి శుభాష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో సేవాభావంతో పాటు పర్యావరణ స్పృహ అవసరం పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల మండలంలోని  నల్లపురెడ్డి పల్లె గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన జాతీయ సేవా పథకం ఎన్ఎస్-ఎస్ యూనిట్-2 కార్యక్రమంలో పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.  ఈ సందర్భంగా ఆమె పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను చాటారు. అనంతరం ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎన్.ఎస్.ఎస వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సేవా గుణం అలవడుతుందని తెలిపారు. చదువుతో పాటు సమాజ సేవలోనూ విద్యార్థులు ముందుండాలని సూచించారు.  కార్యక్రమంలో భాగంగా ఎన్.ఎస్.ఎస  శిబిరంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు లతా రెడ్డి  బహుమతులు అందజేశారు. వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు శ్రీనివాసులు రెడ్డి శ్రీనివాసులు ఎన్.ఎస్.ఎస్, ఉపాధ్యాయ బృందం, స్థానిక నాయకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనం విజయవంతం చేయండి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఈనెల 13న జరిగే హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వహణ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. స్థానిక మధు రెడ్డి కళ్యాణ మండప ప్రాంగణంలో హిందూ బంధువుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కులాలకు అతీతంగా హిందూ బంధువులంతా కలిసి మెలిసి ఐక్యతగా మెలగాలనే సంకల్పంతో ఈ సమ్మేళనాన్ని చేపట్టినట్లు సభ్యులు వెల్లడించారు. కడపకు చెందిన చిన్మయ మిషన్ పీఠాధిపతి తురియానంద స్వామి, శ్రీనివాస మంగాపురంకు చెందిన లలితా పీఠాధిపతి స్వస్వరూపానందగిరి స్వామి, ఆర్ఎస్ఎస్ విభాగం ప్రచారక్ లక్ష్మణ్ జీ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమాన్ని హిందూ సోదరులందరూ విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

## ఘనంగా ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఆలిండియా హ్యూమన్ రైట్స్ పోరుమామిళ్ల చీఫ్ గంగన్న, మరియు ఫణిరావు  మరియు కమిటీ మెంబర్స్ కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోరుమామిళ్ల ఎస్.ఐ. ఆర్.వి కొండారెడ్డి మరియు విశిష్ట అతిథిగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ శామ్యూల్ దేవిడ్ రాజ్ , జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ రామిరెడ్డి, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య అదే విధంగా జిల్లా పరిషత్ ఉర్దూ హైస్కూలు హెడ్మాస్టర్ బాల రంగయ్య లు హాజరు అయ్యారు. అనంతరం ఇక్కడ వచ్చిన వక్తలు మానవ హక్కుల గురించి ప్రసంగించారు. దాదాపు 400 నుండి 500 మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. హక్కుల గురించి విద్యార్థులకు తెలియజేస్తూ, హక్కులు ఎలా రచించుకునేది మొదలగు వాటిపై  విద్యార్థులంతా ఆలకించారు. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి అధికారాలు, వాటికి రక్షణ కల్పించినటువంటి వ్యవస్థలు ఏమిటి అన్నది మొదలగు అంశాలపై వ్యక్తులు కూలంకుశంగా వివరించారు. అదేవిధంగా విద్యార్థులకు కూడా రైటింగ్ కాంపిటీషన్ పెట్టి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాట్రన్ గౌతమ్ నాగేంద్ర,ఆఫీస్ సెక్రెటరీ పూజిత. ప్రెస్ సెక్రటరీ ప్రవీణ్. ఆర్గనైజర్ సెక్రెటరీ మల్లికార్జున్ రెడ్డి,చంద్రారెడ్డి. గంప శ్రీనివాసులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హాకీ క్రీడకు అతిథిగా జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ :  పులివెందుల స్థానిక క్రీడా మైదానంలో అండర్-17 రాష్ట్రస్థాయి హాకీ పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి, మరియు పులివెందుల మున్సిపల్ యువ నాయకుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని  క్రీడాకారులకు  శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో  హాకీ అసోసియేషన్ సభ్యులు శేఖర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కుంటను సైతం వదలని తెలుగు తమ్ముళ్లు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మండల పరిధిలోని కన్నం పల్లె గ్రామ సమీపంలో పశువులు మేతకు పోయి నీరు తాగేందుకు అనుకూలంగా యాదాటి వారి కుంటను పూర్వకాలంలో నిర్మించడం జరిగింది. కుంట ఉన్న ప్రాంతంలో నీరు నిలువ ఉండే విధంగా చెక్ డ్యాం కూడా నిర్మించారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మా ప్రభుత్వంలో మమ్ములను ఎవరు ఏమి చేయలేరని కన్నం పల్లె గ్రామానికి చెందిన టిడిపి నాయకులు  కుంట ను సైతం వదలకుండా జెసిబి సహాయంతో తవేస్తున్నారు. . కుంట తవేస్తునడంతో పశువులు మీరు ఎలా తగ్గుతాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సంబంధిత అధికారులు స్పందించి కుంటలు యధావిదంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

# మున్సిపల్ పెట్రోల్ బంక్ ఆదాయం చేరేది మున్సిపల్ కమిషనర్‌కే

**మాయమైన మొత్తంపై విచారణ జరిపి అవసరమైతే దీక్ష చేద్దాం**

**మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి**



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మున్సిపల్ పెట్రోల్ బంక్ ఆదాయం చేరేది మున్సిపల్ కమిషనర్ కే అని మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని ఛైర్మన్ ఛాంబర్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణ టిడిపి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ విలేఖరుల సమావేశం నిర్వహించి మున్సిపల్ పెట్రోల్ బంక్ లో దాదాపు 1,30,00,000 రూపాయల నగదు మాయమైందని చల్లా రాజగోపాల్ యాదవ్ ఆరోపించారని, ఆ డబ్బు మాయమైందా, మాయం చేశారా అని ఆరోపించారని, మున్సిపల్ పెట్రోల్ బంక్ ఆదాయం కమిషనర్ కు వెళ్తుందని, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ లకు కాదని గమనించాలని సూచించారు. ఈ డబ్బు మాయమైన విషయం కమిషనర్ ఎక్కడైనా ప్రస్తావించారా అని ప్రశ్నించారు. లేదంటే ప్రవీణ్ అనే ఆ ఉద్యోగిని పిలిపించి ప్రొద్దుటూరు సిఐల ద్వారా విచారణ జరిపించి ఆ డబ్బు మాయమైందా లేక డీజిల్ ను అప్పుగా విక్రయించడం వలన ఆ డబ్బు మున్సిపల్ ఖజానాలో జమ కాలేదా అని తేల్చాలని వివరించారు. డీజిల్ అప్పుగా పట్టిన పక్షంలో ఆ ఉద్యోగి తాను చెపితే డీజిల్ అప్పుగా ఇచ్చానని చెబితే తనదే ఆ డబ్బు కు పూర్తి బాధ్యత అని స్పష్టం చేశారు. తాము కూడా విచారణ జరిపించ వచ్చుని కానీ అధికార పార్టీ వారు తిరిగి తాము ఆ ఉద్యోగిని బెదిరించామని ఆరోపించగలరన్నారు. అవసరమైతే ఆ కోటి 30 లక్షల రూపాయల కోసం టిడిపి వారు కూడా తాము ఎగ్జిబిషన్ మొత్తం కోసం ధర్నా చేసిన తరహాలో ధర్నా చేయాలని, తాము కూడా సహకరిస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా శివాలయం రూముల విషయంలో తాను గతంలో స్వయానా చల్లా రాజగోపాల్ యాదవ్ సోదరుని మాట మేరకు ఒక వ్యక్తి కి సహాయం చేశానే కానీ ఎక్కడా తాను కమీషన్ తీసుకోలేదని వివరించారు. భవిష్యత్తులో అయినా చల్లా రాజగోపాల్ యాదవ్ ఇలా అరకొర సమాచారంతో కాకుండా పూర్తి సమాచారంతో పత్రికా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గుర్రం ప్రకాష్, శివప్రసాద్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# విమర్శకు పెద్దన్న కట్టమంచి.. ఆచార్య జీ పార్వతి..

## ప్రముఖ విమర్శకులు కట్టమంచి రామలింగారెడ్డి 146వ జయంతి



**వైవియు, పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** పింగళి సూరన కళాపూర్ణోదయం పై 'కవిత్వ తత్వ విచారం' అనే తొలి విమర్శ గ్రంథాన్ని రచించి, విమర్శ రచన ఎలా ఉండాలో దిశా నిర్దేశం చేసిన విమర్శకా గ్రేసరులు డాఎం కట్టమంచి రామలింగారెడ్డి అని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో బుధవారం ప్రముఖ విమర్శకులు డా. కట్టమంచి రామలింగారెడ్డి 146వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంచాలకులు ఆచార్య జి.పార్వతి, పరిశోధన కేంద్రం సిబ్బంది, పాఠకులు కలసి కట్టమంచి చిత్ర పటానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం సంచాలకులు ఆచార్య జి.పార్వతి మాట్లాడుతూ సాహితీ వేత్తగా, పాలనా దక్షుడుగా, రాజకీయవేత్తగా, గొప్ప వక్తగా రాణించిన బహుముఖ ప్రతిభాశాలి డాఎం కట్టమంచి రామలింగారెడ్డి అన్నారు. కట్టమంచి రామలింగారెడ్డి సి.పి.బ్రౌన్ రచించిన 'హండే అనంతపురం' చరిత్రను ఆధారం చేసుకొని 'ముసలమ్మ మరణం' కావ్యాన్ని రచించారని, సాహిత్య చరిత్రలో అది తొలి ఆధునిక కావ్యంగా స్థానం సంపాదించుకుందన్నారు. చిత్తూరు జిల్లా కట్టమంచి గ్రామంలో జన్మించడం వల్ల ఆ పేరుతోనే ప్రసిద్ధులయ్యారన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయానికి తొలి ఉపాధ్యక్షులుగా పనిచేసి ఉన్నత విద్యలో అనేక సంస్కరణలను తీసుకువచ్చారన్నారు. సహాయ పరిశోధకులు డా. భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి మాట్లాడుతూ కట్టమంచి చెన్నైలో చదువుకుంటున్నప్పుడు ముసలమ్మ మరణాన్ని రచించారని, దానికి ఆంధ్ర భాషాభిరంజని వారి బహుమతి లభించిందన్నారు. మరో సహాయ పరిశోధకులు డా.. చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ కట్టమంచి విదేశాల్లోని పలు విశ్వవిద్యాలయాలను సందర్శించి అక్కడున్న విద్యా ప్రణాళికలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. గ్రంథాలయ సహాయకులు ఎన్.రమేశ్ రావు మాట్లాడుతూ కట్టమంచి రచించిన ముసలమ్మ మరణం చిన్నకావ్యమైనప్పటికీ తెలుగు సాహిత్య చరిత్రలో విశేష ఆదరణ పొందిందదన్నారు. మరో గ్రంథాలయ సహాయకులు జి.హరిభూషణరావు మాట్లాడుతూ కట్టమంచి కౌటిల్యుని అర్థశాస్త్రాన్ని తెనిగించాడని, గాంధీ ఆధ్వర్యంలో జరిగిన ఉప్పు సత్యాగ్రహానికి మద్దతుగా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేశారన్నారు. రచయిత కొత్తపల్లె రామాంజనేయులు మాట్లాడుతూ కట్టమంచి రాజకీయవేత్తగా, శాసనసభ్యులుగా, శాసనమండలి సభ్యులుగా సేవలందించారన్నారు. కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకట రమణ, ఎం.మౌనిక, సిబ్బంది, పాఠకులు చింతకుంట వెంకట సుబ్బమ్మ పాల్గొన్నారు.

# పేదల వైద్యానికి, వైద్య విద్యకు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు

## మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామి రెడ్డి



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** పేదల వైద్యానికి, వైద్య విద్యకు వెన్నుపోటు పొడవడంలో చంద్రబాబు నాయుడు సిద్ధహస్తుడైనాడని చివరకు వైద్యానికి, వైద్య విద్యకు కూడా వెన్నుపోటు పొడుస్తున్నాడని మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. కోటి సంతకాల సేకరణలో భాగంగా మైదుకూరు నియోజకవర్గం నుండి సుమారు డెబ్బైవేలకు పైగా సంతకాలను సేకరించి జిల్లా అధ్యక్షులకు చేరవేసే సందర్భంలో మైదుకూరులో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వైద్యాన్ని పేదలకు సొంతం చేసిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి స్ఫూర్తితో ఆయన తనయుడు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సుమారు 17 మెడికల్ కాలేజీలను కట్టించి పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తెచ్చాడన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం జగన్మోహన్ రెడ్డి పైన కక్షపూరితంగా వ్యవహరిస్తూ ఆయన కట్టించిన మెడికల్ కళాశాలలను ప్రైవేటు చేయడానికి కంకణం కట్టుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం పేద, మధ్యతరగతి విద్యార్థుల పొట్టగొట్టి కార్పొరేటు వారికి వైద్య కళాశాలలను ధారధత్తం చేయడం అత్యంత అవమానకరమన్నారు. ఈనెల 17వ తేదీన కోటి సంతకాలను జగన్మోహన్ రెడ్డి గవర్నర్ ను కలిసి అందజేయనున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. కూటమి ప్రభుత్వం కేవలం ధనవంతుల పక్షం వహించి పేద, మధ్య తరగతి ప్రజలకు విద్యార్థులకు వైద్యాన్ని, వైద్య విద్యను దూరం చేయడం ప్రజలు సహించరని రాబోయే ఎన్నికల్లో తప్పకుండా దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఒకవైపు నూతన ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటుకు కట్టబెడుతూ మరోవైపు ఆ కళాశాలలోని పీజీ సీట్లను అమ్మకానికి పెట్టేశారని. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన ఐదు కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలకు మంజూరైన పీజీ సీట్లకు సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని వర్తింపజేస్తూ నిర్ణయం తీసుకున్నారన్నారు. ఒక్కో పీజీ సీటుకు 29 లక్షల రూపాయల వసూలుకు చంద్రబాబు ఆమోదం తెలిపారని. పీజీ సీట్లలో ప్రభుత్వము కోటా సీటుకు 30వేలు, సెల్ఫ్ ఫైనాన్స్ సీటుకు 29 లక్షలు, ఎన్నారై కోటా సీటుకు 9 లక్షలుగా పీజులు కూడా ఖరారు చేశారన్నారు. 2025 - 26 విద్యాసంవత్సరానికి ఐదు కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలో 4 కోర్సుల్లో 60 పీజీ సీట్లను నేషనల్ మెడికల్ కమిషన్ మంజూరు చేసిందన్నారు. వాటిని అమ్మకానికి పెట్టి వ్యక్తి గతంగా లబ్దిపోందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు పట్టణ అధ్యక్షులు కె.సి.లింగన్న, మండల వైస్ ప్రెసిడెంట్ ఊటుకూరు రఘురామిరెడ్డి, నేట్లపల్లి శివరామ్, నరసింహారెడ్డి, అన్నలూరు సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి, మండల కన్వీనర్ నరసింహ రెడ్డి, ఇరగంరెడ్డి, రాఘవరెడ్డి, మూలే సుధాకర్ రెడ్డి, పల్లెపోతుల కిరణ్మయి, మహబూబ్ చానీ తదితర వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుధ్య సిబ్బందికి 8 నెలలుగా చెల్లించాల్సిన జీతాలు వెంటనే చెల్లించాలి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** గత పారిశుధ్య సిబ్బందికి 8 నెలలుగా చెల్లించాల్సిన జీతాలు వెంటనే చెల్లించాలని ఒకటవ పట్టణ అధ్యక్షుడు వంకదార నరేంద్ర కోరారు. బుధవారం ఆయన ఈ విషయమై బీజేపీ నాయకులు, బాధితులతో కలిసి మున్సిపల్ కార్యాలయం లోని కమిషనర్ ఛాంబర్ లో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పట్టణంలోని శ్రీనివాసనగర్ వాసులు ఈశ్వరయ్య, స్వరూప, మోడంపల్లి వాసి దినకర్ మునిసిపాలిటీలో పారిశుధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నారని, తాము కోవిడ్-19 సమయంలో వారిని విధుల్లో కి తీసుకున్నారని, అయితే గత 8 నెలలు నుంచి వారికి జీతాలు ఇవ్వడం లేదని వివరించారు. దీంతో వారు చాలా ఇబ్బందులు పడుతున్నారని, అధిక వడ్డీలతో అప్పులు తెచ్చుకొని సంసారాన్ని నెట్టుకొస్తున్నారని, విషయాన్ని అధికారుల దృష్టికి కూడా పలుమార్లు తీసుకెళితే, మాట్లాడి సమస్యను తీరుస్తామని చెపుతున్నారే తప్పా, వారికి జీతాలు రావడం లేదని తెలిపారు. కావున కమీషనర్ స్పందించి జీతాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు చలపతిరావు, పట్టణ ఎస్సీ మోర్చా వెంకట నారాయణ, మూర్తి, యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాష పై కూటమికి చిత్తశుద్ది శూన్యం

**అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డా.తవ్వా వెంకటయ్య**



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒకటిన్నర సంవత్సరం దాటినా తెలుగు భాష అమలుపట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి కొరబడిందని ఆంధ్రప్రదేశ్ అధికార భాష సంఘం పూర్వ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. తవ్వా వెంకటయ్య విమర్శించారు. బుధవారం కడప లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒకటిన్నర సంవత్సరం దాటిన తెలుగు భాష అమలు పట్ల అధికార భాషా సంఘం పూర్తిస్థాయి నిర్మాణం పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టి పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపే ప్రయత్నం చేసిన ఆనాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పైన కూటమి పెద్దలు దుమ్మెత్తి పోశారన్నారు. ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టడంతో తెలుగు భాష నశించి పోయిందని ,తెలుగు భాష కనుమరుగైపోయిందని , తెలుగు భాష ప్రమాదంలో పడిందని , తెలుగు భాష ఉనికే లేకుండా పోయిందని గగ్గోలు పెట్టిన కూటమి నేతలు గెలిచిన తర్వాత తెలుగు భాషను పూర్తిగా పక్కనపెట్టారని దుయ్యబట్టారు. అందుకు ఒకే ఒక ఉదాహరణ అధికార భాషా సంఘం పదకొండు నెలలు దాటినప్పటికీ కూడా ఇంతవరకు దాని పూర్తిస్థాయిలో నిర్మాణం చేయలేకపోవడమేనన్నారు. తాము అధికారంలోకి వస్తే తెలుగు భాషకు పట్టం కడతామని, పూర్వ వైభవాన్ని కలిగిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వ పెద్దలు ఇప్పటి వరకు తెలుగు భాష అమలు కోసం ఒక్కటంటే ఒక్క కార్యక్రమం చేసింది లేదని దుయ్యబట్టారు. కూటమి పెద్దలు తెలుగు భాషను కూడా తమ విజయానికి, తమ అస్తిత్వం కోసం వాడుకున్నారనే మాట ఇప్పుడు తేటతెలమైందన్నారు. తెలుగు భాష అమలకు కృషి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చినా ఒక్కటంటే ఒక్కటి కూడా తెలుగు భాష పరిరక్షణ కోసం కార్యక్రమం చేయలేదన్నారు. అంటే ఒకవైపు ఆంగ్ల మాధ్యమాన్ని పేద విద్యార్థులకు దూరం చేయడమేనన్నారు. తెలుగు భాషను తాము పరిరక్షిస్తామని చెప్పి తెలుగు భాషకు కూడా మీరు వెన్నుపోటు పొడిచారని ఎద్దేవా చేశారు. నిన్న కాక మొన్న అధికార భాషా సంఘ అధ్యక్షుడిని ప్రకటించారు తప్ప అధికార భాషా సంఘాన్ని పూర్తిస్థాయిలో నిర్మాణం చేయలేకపోయారు. అంటే సైన్యం లేని సైన్యాధ్యక్షుని నియమిస్తే దాని వల్ల కలిగే ప్రయోజనం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గురు మోహన్‌ను పరామర్శించిన విశ్వనాథ్ రెడ్డి



బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేల్ నియోజకవర్గ వైయస్సార్సీపి సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్) సింగసాని గురు మోహన్ గారు ఇటీవల అస్వస్థతకు గురై హైదరాబాద్ యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందారు. ప్రస్తుతం గురు మోహన్ వారి నివాసములో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులను గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భముగా నల్లేరు విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ గురు మోహన్ త్వరగా కోలుకుని తమ దైనందిన కార్యక్రమాలతో పాటు పార్టీ కార్యకలాపాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని ఆయన కోరారు. ఆయన వెంట నియోజకవర్గ వైయస్సార్సీపి ముఖ్య నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## శనగ పంటను ఆశిస్తున్న పచ్చ, లద్దె పురుగు

### -వ్యవసాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి




ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : ప్రస్తుత సాగులో ఉన్నటువంటి శనగ పంటను పచ్చ, లద్దె పురుగు ఆశించే అవకాశం ఉందని కమలాపురం వ్యవసాయ సంచాలకులు ఏ.వి. నరసింహారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని సిరాజుపల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి శనగ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు శనగ పంటలో ప్రస్తుతం పచ్చ పురుగు పొగాకులద్ద పెరుగు ఆశించే అవకాశం ఉందని దాని నివారణకు ఏమామేక్టిన్ బెంజొయేట్ అనే మందును 0.4 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాల్సిందిగా రైతులకు సూచించారు. మొక్కల మొదుళ్ళు పెలుసుగా వుండి లోపల వేర్లు కుళ్ళిపోయినట్లయితే హేక్సకొనాజోలు అనే మందును 2 మిల్లి లీటర్లు ఒక లీటర్ నీటికి కలిపి మొక్కల మొదుళ్ళు బాగా తడిచేలా పిచికారీ చేసుకోవాల్సిందిగా తెలిపారు. అలాగే శనగ లో పూతకు ముందు అయితే 19-19-19 అనే ఎరువుల మిశ్రమాన్ని 5 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని అదే పూత తర్వాత అయితే 13-0-45 అనే ఎరువుల మిశ్రమాన్ని 10 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవడం వలన గింజ నాణ్యత మరియు దిగుబడి పెరిగే అవకాశం వుంది అని తెలిపారు. పంటలలో గణ జీవామృతం, ద్రవ జీవామృతం వాడుకోవడం వలన ఆరోగ్య కరమైన పంట ఉత్పత్తులు పొందడమే కాక పర్యావరణ కాలుష్యం ని నివరించ వచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## ఏ ఒబాయపల్లి వద్ద రోడ్డు ప్రమాదం

### రోడ్డు దాటుతున్న వృద్ధుడికి తీవ్ర గాయాలు



వల్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఏ ఒబాయపల్లి బస్టాండ్ సమీపంలోని దుర్గమ్మ గుడి పక్కన బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధుడు తీవ్రగాయాలపాలయ్యాడు, కడప నుంచి గంగాయపల్లి ఏపీ మోడల్ స్కూల్‌లో డ్యూటీ కోసం ద్విచక్ర వాహనంపై ఇద్దరు ప్రయాణిస్తున్న సమయంలో, రహదారిని దాటుతున్న వ్యక్తిని వారి బైక్ ఢీకొట్టింది, ఈ ఘటనలో గాయపడిన వ్యక్తి గంగన్న (72) వల్లూరు గ్రామంలోని మెయిన్ బజార్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు, ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు గంగన్నను వైద్య చికిత్స కోసం 108 ద్వారా కడప రిమ్స్ కు తరలించారు, సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు, ప్రమాదానికి గల కారణాలు మరియు పూర్తి వివరాలు తెలిసివరాల్సి ఉంది..

# మేము అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి

### వైసీపీ స్టూడెంట్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి సమాధానం చెప్పాలి

### ఆదిత్య రెడ్డీ, మీ ఆర్భాటపు డ్రామా చాలు రూ. 4,000 కోట్ల బకాయిల లెక్క చెప్పండి

### టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బోరెడ్డి జగదీశ్వర్ రెడ్డి



బద్వేల్ మేజర్ న్యూస్ : మేము అడిగే ప్రశ్నలకు ముందు విద్యార్థులకు మీరుసమాధానాలు చెప్పాలని వైసీపీ స్టూడెంట్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి పత్రికా ముఖంగా టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బో రెడ్డి జగదీశ్వర్ రెడ్డి సవాలు విసిరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థుల కష్టాలకు అసలు కారణం అన్న విషయం మీకు తెలియదా వైసీపీ పాలన ముగిసే నాటికి రూ.4,000 కోట్లకు పైగా విద్యార్థుల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్న విషయం మీకు తెలియదా అంటూ ఆయన విమర్శించారు. మా కూటమి ప్రభుత్వము పై నిందలు వేసే ముందు, మీ హయాంలో మీరు పెట్టిన అప్పుల లెక్క చెప్పాలని. మీరు తల్లుల ఖాతాల్లో డబ్బు వేశామని ప్రచారం చేశారు, కానీ కాలేజీలకు చెల్లించలేదు. పేద విద్యార్థులను ఇబ్బంది పెట్టింది మీ ప్రచార డ్రామా కాదాఆర్భాటం కోసం సంక్షేమాన్ని పక్కన పెట్టారు. మీరే తెచ్చిన 'ఐదు దశల వడపోత' కారణంగా వేలాది మంది పేద విద్యార్థులు పథకానికి అనర్హులయ్యారు అన్నారు. విద్యార్థుల సంఖ్య తగ్గించుకోవడమే మీ లక్ష్యమాదీనికి సమాధానం చెప్పాలి.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుని, మీ ప్రభుత్వం పెట్టిన బకాయిలను కూడా త్వరలోనే చెల్లిస్తుంది. విద్యార్థుల భవిష్యత్తును బంధించిన మీ నిర్ణయాలపై మాట్లాడండి. మాది ఆచరణ, మీది ఆర్భాటం తప్ప ఏమీ లేదని హేళన చేశారు. ఇప్పటికీ ఎప్పటికైనా కూటమి ప్రభుత్వం విద్యార్థుల అభ్యున్నతి భవిష్యత్తు కోసం ప్రత్యేక కార్యాచరణలతో ముందుకు వెళ్తుందని ఆయన తెలిపారు.

# భవనాలుఫీనలైజేషన్ స్కీము పథకమును సద్వినియోగం చేసుకోవాలి

### కమిషనర్ నరసింహారెడ్డి



బద్వేల్, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు జి.ఒ.యం.యస్ నెం.225, తేది.12.11.2025 నుంచి భవనాలు ఫీనలైజేషన్ స్కీము పథకమును ప్రవేశపెట్టియున్నారని ఈ అవకాశాన్ని బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని భవన యజమానులు సద్వినియోగం చేసుకోవాలని బద్వేల్ మున్సిపల్ కమిషన్ నర్సింహారెడ్డి కోరారు. ఈ పథకము మేరకు బద్వేలు పురపాలక సంఘ పరిధిలోని అనధికారికంగా నిర్మించిన భవనాలు, ప్లానుకు విరుద్ధంగా నిర్మించిన భవనాల క్రమబద్ధీకరణ కోసం బిపియస్ స్కీం ద్వారా అవకాశం కల్పించడం జరిగనదిఅనిఈ పథకం ద్వారా 01.01.1985 నుంచి 31.08.2025 వరకు అనధికారికంగా నిర్మించిన భవనాలు, ప్లాన్ కు విరుద్ధంగా నిర్మించిన భవనాల క్రమబద్ధీకరణ చేసుకొనవచ్చునని తెలుపుతూ, ఇందుకోసం లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ ద్వారా ఈ పథకమునకు సంబంధించిన పత్రాలు రిజిస్టర్ దస్తావేజులు, సబ్ రిజిస్టర్ జారీ చేసిన ఇ.సి, మార్కెట్ వాల్యు కాపీ, బిల్డింగ్ ప్లాన్, బిల్డింగ్ పోటో ఇతరత్రా పత్రాలతో పాటు ప్రాథమిక ఫీజు రూ.10,000/-లు చెల్లించవలెనని, తేది. 12.11.2025 నుంచి 120 రోజుల వరకు ఆన్లైన్లో లో నమోదుచేసుకొనవలసినదిగా ఆయన తెలిపారు.బిల్డింగ్ ఫీనలైజేషన్ స్కీము ద్వారా క్రమబద్ధీకరించుకున్న భవనాలకు ప్రాపర్టీ టాక్సు నందు అనధికార పెనాల్టీని తగ్గించబడుతుంది. ప్లాన్ అప్రూవల్ సమయంలో మార్టిగేజ్ చేసిన స్థలం రీలీజ్ చేయబడుతుందికూల్చివేత మరియు కేసుల నుంచి రక్షణ పొందవచ్చునని ఈ పథకం ద్వారా దరఖాస్తు చేసుకొన్న బిల్డింగ్‌లు 1997 సం.ఎ కంటే ముందు నిర్మించిన భవనములు అయితే ఫీనలైజేషన్ చార్జ్లందు 25% మరియు నోటి ఫైడ్ స్లమ్ల యందు ఉన్న నివాస భవనాలు అయితే 50% రాయితీ పొందవచ్చును. కావున ఈ సదవకాశమును వినియోగించవవలసినదిగా పుర ప్రజలకు తెలియజేయడమైనది.

# ప్రభుత్వ సిబ్బంది నిర్లక్ష్యానికి నిదర్శనం

### ఉపాధి హామీ కార్యాలయంలో జరిగిన సంఘటన..

బి.మటం మేజర్‌న్యూస్ : బి.మటం మండలంలోని ఉపాధిహామీ కార్యాలయంలో సంఘటన బట్టి చూస్తే ప్రభుత్వ అధికారుల సిబ్బంది నిర్లక్ష్యం నిదర్శనం చర్చనీయాంసంగా మారింది.. వివరాల్లోకి వెళితే భీమటం మండలంలోని ఉపాధి హామీ కార్యాలయం నందు సిబ్బంది విధులు కార్యక్రమాలు ముగించుకొని వెళ్లే సమయంలో అశ్రద్ధ వహించడం కార్యాలయానికి కాలాలు వేయకుండా వెళ్లడం పట్టి చూస్తే అధికారులు కార్యాలయం పట్ల ఎంత నిర్లక్ష్యం వహిస్తున్నారు అర్థమవుతుందని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఈరోజు కార్యాలయం సిబ్బంది ఆఫీసులోకి వెళ్ళగా రక్తపు అడుగులతో కార్యాలయం వద్ద రక్తసితమైనది ఏమైనా ప్రమాదపు ఘటనలు జరిగి హత్య కావించబడినదని భయభ్రాంతులకు లోనై మఠం పట్టణమంతా ధావన%శీ% లా వ్యాపించడంతో ఆ నోట ఈ నోట పడి భయభ్రాంతులకు గురయ్యారు.సిబ్బంది వెంటనే పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన ఎస్సై శివప్రసాద్ పరిశీలించి విచారణ చేపట్టగా ఇవి జంతువులకు సంబంధించిన రక్తపు మరకలు అని చెప్పడంతో బ్రహ్మంగారిమఠం ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే కార్యాలయంలోకి వెళ్లి జంతువులు రక్తపు మడుగులతో పడి ఉండడం చూసి ఇంత నిర్లక్ష్యమా అని పట్టణ వాసులు ముక్కున వేలు ఏసుకున్నారు. ఇప్పటికైనా కార్యాలయ సిబ్బంది అలసత్వం వహించి ఇలాంటి సంఘటన పురావతలను కాకుండా జాగ్రత్త పడాలని పలువురు తెలుపుతున్నారు.

## ఎంపీపీ ఎన్నిక ఏర్పాట్లపై పరిశీలన

ముద్దనూరు మేజర్‌న్యూస్: ముద్దనూరు ఎంపీడీవో కార్యాలయంలో గురువారం నేడు జరగనున్న ఎంపీపీ ఎన్నిక తీరును పరిశీలించేందుకు జిల్లా స్థాయి అధికారులు బుధవారం ముద్దనూరు ఎంపీడీవో కార్యాలయానికి విచ్చేసి పరిశీలించారు. జిల్లా పరిషత్ సీఈవో ఓబులమ్మ, జమ్మలమడుగు ఆర్డీవో సాయి శ్రీ, జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరరావులు ఇక్కడికి విచ్చేసి ముందు జాగ్రత్త చర్యగా ఇక్కడ జరగనున్న ఎంపీపీ ఎన్నిక తీరును పరిశీలించడం జరిగింది.

## వైఎస్ఆర్సిపి గ్రామ, మండల అనుబంధ విభాగాల నియామక కమిటీ సమావేశం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రొద్దుటూరు రూరల్ కొత్తపల్లి గ్రామంలో గుమ్మల దేవేంద్ర రెడ్డి అధ్యక్షతన బుధవారం మండల అనుబంధ విభాగాలు మరియు గ్రామ కమిటీల నిర్మాణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించి తీర్మానం చేశారు. ఈ సమావేశంలో ప్రొద్దుటూరు మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్, మండల కన్వీనర్ మార్తాల ఓబుల్ రెడ్డి, మండల సోషల్ మీడియా అధ్యక్షులు మద్దు సురేష్ బాబు, యూనిట్ల అబ్జర్వర్లు సెల్ సుబ్బయ్య, గోటూరు వెంకటేష్, స్థానికనాయకులు వినోద్ రెడ్డి, యువకులు,మహిళలు పాల్గొన్నారు.